మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 9 నవంబరు 2024 పేజీలు 8

# ఇంటింటి సర్వేలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి లిస్టింగ్ పనులను నేటితో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎన్యూమరేటర్ల నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి స్టికర్ వేసారా లేదా అని పరిశీలించారు. ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయనీ మున్సిపల్ మేనేజర్ ను అడగగా ఆయన మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను కలెక్టర్ కు వివరించారు. పూర్తి కానీ వార్డులన్నీ ఈరోజు పూర్తి చేయాలని సూచించారు. సర్వేకి అవసరమైన ఫారాలు, ఇతర సామాగ్రి, సందేహాలు తదితర అంశాలపై మరోసారి ఎన్యూమరేటర్లకు కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ మేనేజర్ ఎల్లారెడ్డి, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందా.. కురుమూర్తి వాస గోవిందా..







- వైభవంగా ఉద్దాల మహోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- దాసంగాలతో స్వామివారికి నైవేద్యం
- బందోబస్తును పర్యవేచించిన ఎస్పీ









చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్: శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల లో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఉద్దాల కర్మాగారంలో వారం రోజులపాటు నియమనిష్టలతో తయారు చేసిన స్వామివారి పాదుకలను దర్శించుకు నేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి వేలాదిగా తరగతి వచ్చిన భక్తులతో ఉద్దాల కర్మాగారం కిక్కిరిసిపోయింది. పల్లమరి నుంచి చాట ఊరేగింపు పల్లమర్రి గ్రామంలో వారం రోజులపాటు నియమనిష్ఠలతో మేదరులు తయారుచేసిన చాటను జి.మధుసూదన్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై చాటను ఉంచి బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా లాల్ కోట, నెల్లికొండి, పెద్ద వడ్డెమాన్ గ్రామాల మీదుగా చిన్న వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారంకు తీసుకొచ్చారు. చాటను ఉద్దాల కర్మాగారంలోకి చర్మకారులు తీసుకొచ్చారు. అక్కడ స్వామివారి పాదుకలను చాటలో ఉంచి కర్మాగారం ముందు ఉన్న కట్ట పైకి తీసుకొచ్చారు. స్వామివారి పాదుకులకు సాంప్రదాయ ప్రకారం నెల్లివంశీయులు తొలి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లతోపాటు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము మాజీ ఎంపిటీసీ స్వప్న శివకుమార్ లు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి స్వామి వారి పాదుకలను వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ సమీపంలోని ఊక చెట్టు వాగు లోకి తీసుకొచ్చారు. అక్కడ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకులకు పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉద్దాలను తాకెందుకు భక్తులు పోటీపడ్డారు పోలీసులు భక్తులపై నుంచి స్వామివారి

మిగతా 2లో

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ బాలాజీ కాటన్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, పత్తి కి సంబంధించిన యంత్రాలను పరిశీలించి, జిన్నింగ్ మిల్లు యజమానినీ పత్తి కొనుగోళ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పత్తి రైతులకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం జిన్నింగు మిల్లులలో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలకు నిర్ణీత తేమశాతం ఉన్నపత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలన్నారు, 8 తేమశాతం ఉన్న పత్తికి రూ.7521 రూపాయలు 9 తేమశాతం ఉన్న పత్తికి 7445 రూపాయలు క్వింటాలుకు చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల పత్తి నీ ఆరబెట్టి కోనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, జనవరి ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు. రైతులు దళారీల బారినపడి మోసపోవద్దని సూచించారు .రైతులు నేరుగా సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకెళ్లి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్ణీత తేమశాతం ఉన్న పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన



మిగతా 2లో

# సమగ్ర సర్వే పై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ బేన్ షాలంతో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా స్టిక్కరింగ్ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో స్టిక్కరింగ్ నెమ్మదిగా కొనసాగుతుందని, వెంటనే వేగవంతం చేయాలని ఆమె సూచించారు. సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు. సూపర్ వైజర్ల తో డిపిఓ, సిపిఓ లు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే ను స్పీడ్ అప్ చేసే విధంగా ఆదేశించాలన్నారు. అలాగే ఎంపీడీవోలు, ఎంఈఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే వేగవంతానికి ఆదేశాలు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలం కు సూచించారు. నింపిన సర్వే ఫారాల వివరాలను ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేయించాలన్నారు. డాటా ఎంట్రీ కి అవసరమైన కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శని ఆదివారాలలో కూడా సర్వే కొనసాగించాలని, సెలవులు లేవని ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై చాలా ఫోకస్ పెట్టిందని, సర్వే ను వీలైనంత త్వరగా ఎలాంటి తప్పులు లేకుండా అన్ని కాలాంశాల వివరాలను నమోదు చేసి పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో వరి, పత్తి కొనుగోళ్లపై ఆమె అధికారులతో చర్చించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం వడ్ల కొనుగోలుకు రెండు కౌంటర్లను పెట్టాలని సూచించారు. జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేయాలని చెప్పారు. కేంద్రాలలో బ్యానర్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు.

మిగతా 2లో

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

మద్దతు ధర ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే రైతులు స్థానిక మార్కెటింగ్ శాఖ అధికారులు లేదా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిసిఐ, అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ అధికారులు ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని ఏమైన సందేహాలు ఉంటే కోనుగోలు కేంద్రంలో ఫ్లెక్సీ లో కంట్రోల్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ వారికి ఫోన్ చేసి తమ యొక్క సమస్యను పరిష్కరించుకోవాలాన్నారు,ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు మిల్లు దగ్గరికి తెచ్చిన పత్తిని యంత్రంతో తేమశాతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ కమర్షియల్ ఆఫీసర్ రమేష్, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, మార్కెటింగ్ ఆఫీసర్ స్వరణ్ సింగ్ ,మిల్లు యజమాని మర్రి ప్రీతం రెడ్డి,రైతులు తదితరులు ఉన్నారు.

## సమగ్ర సర్వే పై కలెక్టర్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాలకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయాలని, ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరిగిన కేంద్రాలకు టార్పాలిన్ల ను వెంటనే పంపించాలని, కేంద్రాలలో రోజు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగిందనే సమాచారాన్ని ఏరోజుకారోజు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. వీలైనంత తొందరగా కేంద్రాలకు అవసరమైన గన్ని బ్యాగులను సమకూర్చాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని చెప్పారు. చివరగా జిల్లాలోని 5 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లులలో ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీలు చేసి కొనుగోళ్ల పై పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారిని బాలమణి పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నవీద్ తెలిపారు. మండల పరిధిలోని గూడేబల్లూర్ గ్రామం సమీపంలోని శ్రీ సత్యసాయి వాటర్ ప్లాంట్ దగ్గర 167 జాతీయ రహదారి పై శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఆ వ్యక్తి తల మీద నుండి వాహనాలు వెళ్లడంతో తల గుర్తుపట్టలేన్నటుగా రక్తస్రావంతో నుజు నుజ్జు అయ్యిందన్నారు. మృతుడి వయసు సుమారు 35 ఉంటుందని, ఎడమ చేతి మణికట్టుకు పాత గాయాలు, మృతిడి దగ్గర ఉన్న సంచి మీద రాయచూర్ అని రాసి ఉందని, మృతుడి శరీరంపై కలర్ లైట్ గ్రీన్ షర్టు, మరియు బ్లూ కలర్ ప్యాంటు వేసుకొని ఉన్నట్లు తెలిపారు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## బాధ్యతలో తనదైన శైలి చూపుతున్న... ఆర్డీఓ రామచంద్ర...!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాకి కొత్తగా వచ్చినటువంటి ఆర్డిఓ రామచంద్ర తనదైన శైలి తో ఆర్డీఓ కార్యాలయంలో గుట్టలుగా పేరుకపోయిన పెండింగ్ ఉన్న ఫైల్ లపై ఆరా తీస్తూ దుమ్ము దులుపుతూ కింది స్థాయి అధికారులు పనిలో పదును పెడుతు సలహాలు సూచనలు మార్గదర్శకాలు ఇస్తూ చకచకా పనులు సాగేలా పరిగెత్తిస్తున్నట్లు తెలుస్తుంది. ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టి వారం రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండల ఎమ్మార్వో కిందిస్థాయి అధికారులను ఆయా మండల ఎంఆర్ఓ దగ్గర ప్రతి రోజు ధరణి లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ఎన్నిటికి పరిష్కారం చూపినారు. ఇంక ఎందుకు పెండింగ్ ఉండవలసి వచ్చింది. వాటిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టారు. అంటూ ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ అధికారులతో విశ్లేషణ చేస్తూ విధి నిర్వహణలో అధికారులను పరిగెత్తిస్తు తనదైన శైలిలో ముద్ర వేసుకుంటున్నారు. కిందిస్థాయి అధికారులు కూడా అదే విధంగా ఎక్కడ తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడుతూ ఆర్డిఓ కార్యాలయానికి దరఖాస్తు ఫైల్ లు పంపిస్తున్నట్లు సమాచారం ఎక్కడ తప్పులో దొరికిన ఇట్టే పట్టేసి మళ్లీ ఆ పైన తిరిగి పంపించి సమగ్రమైన విచారణ జరిపించి రిపోర్ట్ తెప్పించుకుంటున్నట్లు తెలుస్తుంది. అందుకు కిందిస్థాయి అధికారులు కూడా ఎక్కడ తప్పు దొరకకుండా అయ్యో మళ్ళీ " దొరికిపోయామా రామచంద్ర" అని అనుకోకుండా ప్రతి ఫైలు క్షుణంగా పరిశీలించి ఆర్డిఓ కార్యాలయానికి పంపిస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

## గోవిందా.. కురుమూర్తి వాసా గోవిందా..

(మొదటిపేజీ తరువాయి)



పాదుకలను తీసుకెళ్లారు. సుమారు గంటపాటు వాగులోని స్వామి వారి పాదుకులను ఉంచడంతో అక్కడ చిన్నపాటి తిరునాళ్లుగా తలపించింది. అక్కడి నుంచి స్వామివారి పాదుకలను మోచేతు లు ఆధారంగా చిల్లబాట వెంట తిరుమలపూర్ గ్రామానికి చేరుకోగానే అక్కడ వందలాదిగా భక్తులు స్వాగతం పలికారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకులకు పూజ నిర్వహించిన అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అందమైన పూలతో అలంకరించిన ట్రాక్టర్ పై స్వామివారి పాదుకలను ఉంచి వేలాది భక్తుల గోవింద నామస్మరణ నడుమ జాతర సమీపంలోకి ఉద్దాల గుండు వద్దకు చేరుకోగానే శిగ సత్తుల పూనకాలతో వేలాదిగా భక్తులు రాగా వారిని అదుపు చేసేందుకు పోలీసులు ఇబ్బంది పడ్డారు. అక్కడి నుంచి కొండ దిగివగల జాతర మైదానానికి స్వామివారి పాదుకలు రాగానే కురుమతి గిరులు భక్తులగోవింద నామస్మరణతో పులకరించాయి. స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడుమార్లు ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం భారీ బాణాసంచను కాల్చారు స్వామి వారి ఉద్దాల ను ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు కొండపై గల స్వామివారి ప్రధానాల యంలో పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉ ద్దాల మండపానికి చేర్చారు. అక్కడ దళితులే పూజారులు, ఉద్దాల మండపానికి చేరిన స్వామివారి పాదుకలను భక్తులు దర్శించుకుని పునీతుల య్యారు. ఉ ద్దాల మహొత్సవంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఉద్దాల మహొత్సవాన్ని జిల్లా ఎస్పీ జానకి అడిషనల్ ఎస్పీ రాములు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ రామకృష్ణలు పర్యవేక్షించారు.

●దాసంగాలతో స్వామికి మొక్కులు శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం, స్వామివారికి మొక్కుల రూపేనా కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలుఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో కురుమూర్తి కొండ భక్తులతో కిక్కిరిసింది.స్వామివారిని దర్శించుకునేందుకు గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు నిల్చుని స్వామివారిని దర్శించుకున్నారు. పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ,ఎడ్లబండ్లపై శ్రీ కురుమూర్తి జాతరకు తరలివచ్చారు. జాతర మైదానంలోని మిఠాయి దుకాణాలు, మహిళల ఫ్యాన్సీ దుకాణాలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు, రంగులరాట్నాలలో యాత్రికులతో కిక్కిరిసిపోయింది.రాత్రికి స్వామి వారు గరుడ వాహనంపై మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## మన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా వాకిటి శ్రీనివాస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముదిరాజ్ లు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యమని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. హైదర్ గూడలోని లోని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో నారాయణపేట జిల్లా మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షునిగా మక్తల్ కు చెందిన వాకిటి శ్రీనివాస్ ముదిరాజును జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్న మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమిటీలను వేయడంతో పాటు ప్రణాళిక బద్ధంగా ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లాలో ముదిరాజుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా నూతనంగా నియమింపబడ్డ వాకిటి శ్రీనివాస్ కృషీ చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్, ముదిరాజ్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగు రిషి కుమార్, జక్కం కార్తీక్ ముదిరాజ్, వరప్రసాద్ ముదిరాజ్, చిట్టెం ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా నియమింపబడ్డ వాకిటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## బాలికల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఉత్తమ విద్య బోధన అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని దామరగిద్ద మండల విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి,తరగతి గదులను సందర్శించి విద్యార్థులు బాగా చదివి ప్రతిభ కనబరచాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలనీ హెచ్ఎం అలవేలుమంగ ఎంఈఓ దృష్టికి తీసుకురాగా, అసంపూర్తిగా ఉన్న వంట గదిని టాయిలెట్స్,ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు అద్దె భవనము నుండి నూతన భవనానికి ర్యాలీగా తరలివచ్చారు. నూతన భవనం ప్రారంభించడంతో విద్యార్థులు టపాకాయలు కాల్చి స్వీట్స్ పంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబ్రేష్ . గిరిజా.విజయలక్ష్మి.రాణి. కాంట్రాక్టర్ శరణప్ప. గ్రామ నాయకులు బసంత్ రాజ్ పటేల్,భీంషప్ప,జేవీ రావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వీల్ చైర్లు అందజేత





**పాలమూరు మెజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశాల మేరకు సంక్షేమ శాఖ అధికారులు శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి (18) వీల్ చైర్లు డొనేట్ చేశారు. జిఎంఆర్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ప్రతినిధి మల్లారెడ్డి జనరల్ ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్ కి (01) ఆఫీసర్ చైర్, 40 నార్మల్ చైర్లు లను ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ కి అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సంపత్ కుమార్ కలెక్టర్ విజయేంద్ర బోయి, శివేంద్ర ప్రతాప్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండీడ్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో, పెద్దవార్వాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధర,బి గ్రేడ్ వారి ధాన్యానికి 2300 మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందజేస్తుందిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి,గోపాల్ నాయకులు చిన్నయ్య, ఆశన్న, గుముడాల చెన్నయ్య,పులిందర్ రెడ్డి,వెంకట్ యాదవ్, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొట్య నాయక్, టిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే పై సమీక్ష సమావేశం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన పై సమీక్ష సమావేశం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిన్న శుక్రవారం జరిగింది. సర్వేలో వివరాలు సేకరించే ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయులలో, పంచాయతీ కార్యదర్శిలలో, అంగన్వాడీ టీచర్లలో, వివరాలు నమోదు చేసే కొన్ని అంశాల పైన సందేహాలను,సూపర్వైజర్ల,ఆపై అధికారులతో చర్చించడం జరిగింది. ఇక్కడ కొందరు టీచర్లు వారి సమస్యలను,వారికి గల ఇబ్బందులను పై అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారు ఈకార్యక్రమంలో,ఎంపీఓ బద్రునాయక్, డిటి గాయత్రి, ఎంఈఓ నాగ్య నాయక్,ఆర్ఐ కిరణ్ కుమార్,ఏపీవో జ్యోతి,ఎఇ కృష్ణ కిషోర్, ఏఎస్ఓ సంతోష్ కుమార్, సిఆర్పి జర్కి జనార్ధన్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాజరాజేశ్వరి, పారిజాత, ఎన్యూమ రైటర్స్‌గా, విధులు నిర్వహిస్తున్న టీచర్స్, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

### - ఏ.డి.ఈ. సయ్యద్ చిన్న మక్బుల్

**అలంపూర్ మేజర్ న్యూస్ :** శనివారం నాడు ఉదయం 10:00 నుంచి 13:00 గంటల వరకు 132%ఖం ూ% అలంపూర్ సబ్ స్టేషన్ నుండి వెళ్ళు, 33%ఖం % ఉండవెల్లి మరియు శాంతినగర్-2 ఫీడర్లపై చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్నమబుల్ తెలిపారు. మరియు ఒరిగిన విద్యుత్ స్తంబాలను సరిచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అదే సమయంలో అలంపూర్ సబ్ -డివిజన్ పరిధిలోని అలంపూర్, మానోపాడ్, ఉండవెల్లి, వడ్డేపల్లి, ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాల పరిధిలోని అన్ని 33/11%ఖం% సబ్ స్టేషన్ లలో నెలవారీ మెయింటెనెన్సు పనులు కూడా చేస్తున్నందుకు ఉదయం 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు విద్యుత్ అంతరాయము కలుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు మరియు రైతుసంఘాలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని కోరారు.

## బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్, ఐఏఎస్ సంతకం చేసి బాలలకు చదువుకునేందుకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సిడ్యాబ్లూసి మెంబెర్ జయభారతి, లేబర్ ఆఫీసర్ మహేష్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రమేష్ బాబు, సరోజ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, స్పోర్ట్ ఆఫీసర్ ఆనంద్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓలు హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్నస్కాలర్షిప్స్, ఫీజురీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### - బి. ఎస్. ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్నస్కాలర్షిప్స్ ,ఫీజురీయంబర్స్మెం ట్ వెంటనే విడుదల చేయాలని బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం తో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్యతరగతి వెనుకబడిన తరగతుల విద్యార్థులకు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ,తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారు అని అన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే, పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వచ్చాక,ఫీజు బకాయిలు మొత్తంఒకే సారి విడుదల చెల్లిస్తామనిచెప్పునేడు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని,సర్కారు ఫీజులు చెల్లింపులు చేయక పోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెల అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంలో,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, అదేవిధంగా పేద విద్యార్థుల పట్ల వివక్షత చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ బకాయిలుమొత్తం విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంతో పాటు, బస్సు పాస్ రేట్లు తగ్గించాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,నిరుపయోగంలో ఉన్న కళాశాలల ప్లే గ్రౌండ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని అదేవిధంగా విద్యారంగ సమస్యలు నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో బి. ఎస్. ఎఫ్. జిల్లా అధ్యక్షులు సాయిబాబు, బిఎస్ఎఫ్ నాయకులు లక్ష్మణ్, నరేష్ మధు, దేవేందర్, పవన్, కార్తీక్, బాలరాజ్, రమేష్ మున్నా పాల్గొన్నారు.

## 23. 24. తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%హ% పర్వతాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈనెల 23 24 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలంటూ సిపిఎం పార్టీ అచ్చంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సింగారం గ్రామంలో మహాసభల ను విజయవంతం చేయాలంటూ శుక్రవారంఇంటింటా ప్రచారం చేస్తూ విరాళాలు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధ%హ% పర్వతాలు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అచ్చంపేట పట్టణంలో పార్టీ మూడో మహాసభలను నవంబరు 24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే పార్టీ మహాసభలలో మూడు సంవత్సరాల నుండి చేసినటువంటి కార్యక్రమాలను సమీక్షించి సమీక్ష చేసుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి ఏర్పడిన తర్వాత మతతత్వ విధానాలను ముందుకు తీసుకపోవడం జరుగుతుందని,ఈ విధానాలను సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జెమిలి ఎన్నికల పేరుతో ఈ దేశ ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల పైన పెనుబారం మోపడం జరిగిందని అన్నారు. వీటిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యలను ఒక ఫ్రీ బస్సు అమలు తప్ప మిగతా ఐదు గ్యారంటీలు ఏమి కూడా అమలు కాలేదని అన్నారు. ఇప్పటికే ప్రజలకు ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నటువంటి ప్రభుత్వ వాగ్దానం ఇంతవరకు 22 లక్షల మందికి 18 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ కావడం జరిగిందని అన్నారు ఇంకా 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు స్థలము ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని,అదేవిధంగా ఉపాధిహామీ కూలీలకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కాకుంటే మహాసభల అనంతరం ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగారం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కే బక్కయ్య, చిన్న అంజన్నయ్య, సాటు బుచ్చయ్య చెల్లయ్య, సుందరయ్య, మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్, అచ్చంపేట ఏరియా కమిటీ కార్యదర్శి ఎస్ మల్లేష్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి.గోపాల్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు, సిపిఎం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ విలువతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి

### - తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

### - ప్రతి ఉపాధ్యాయుడికి అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అవసరం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మానవ విలువతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించడానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తిప్ప రామ్మూర్తి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ బాలకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ డాక్టర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి సి ఎస్ ఆర్ మాదిరిగానే ఏ ఎస్ ఆర్ కూడా అవసరం అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీతో పాఠశాలల అభివృద్ధికి నిధులు ఎంత అవసరమో ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అందించేందుకు బాధ్యత వహించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక స్థాయి విద్యతో పాటు విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మెరుగైన విద్యా విధానం అందించాలని ఉద్దేశంతో పని చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లోని చదువుకొని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న సోషల్ ఉపాధ్యాయుడు తిప్ప రామ్మూర్తి నిబద్ధతతో పని చేశారని ఆయన పదవీ విరమణ సందర్భంగా నేను పాల్గొనడానికి తిప్ప రామ్మూర్తి నిబద్ధతనే ఒక కారణమని ఆయన తెలిపారు. నూతన ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గోవిందరాజులు తో కలిసి ఉద్యోగ విరమణ పొందుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తిప్ప రామ్మూర్తి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించుకోవాలి : తాసిల్దార్ సురేష్

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని 18 సంవత్సరాల యువతీ యువకులు తప్పకుండా కల్పించుకోవాలని తాసిల్దార్ సురేష్ తెలిపారు . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 9. 11. 2024 %డ% 10 .11. 2024 శని, ఆదివారం రోజు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుంది తెలిపారు. 01.01. 2005 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు మీకు సంబంధించిన బిఎల్ఓ దగ్గర ఓటర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఓటర్ లిస్టులో పేర్ల నమోదు తప్పుగా ఉంటే చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు శ్రీ వీరధర్మజ(మాణికేశ్వరి)మాత వార్షికోత్సవం



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పగిడి మర్రిరోడ్డులో గల శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ (మాణికేశ్వరి )మాత ఆరవ వార్షికోత్సవం నేడు ఉదయం నుండి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉద యం 6 గంటలకు నాగ సింహాసన పూజ, 9 గంటలకు అమ్మవారి పాదపూజ, 11 గంటలకు గాయత్రి యజ్ఞం, 12:30 కు మహా మంగళహారతి జరుగునని కావున భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోగలరని ఆలయ కమిటీ తెలియజేశారు.

## డిసెంబర్ 27 న పిల్లలమర్రి బాలోత్సవం



**పాలమూరు మేజర్ న్యూస్:** బాలల్లో సృజనాత్మకత, మానవత్వాన్ని పెంపొందించటానికి డిసెంబర్ నెల 27,28 తేదిల్లో బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మహేష్ బాబు, అధ్యక్ష కార్యదర్శులు బెక్కం జనార్ధన్,డాక్టర్ ప్రతిభ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరాంజనేయులు తెలిపారు. పిల్లలమర్రి బాలోత్సవం మూడవ పిల్లల జాతర పోస్టర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లిక హాస్పిటల్లో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బాలబాలికల్లో యాంత్రికత పెరిగిపోయిందని, ఆట పాటలు లేక సృజనాత్మక ఆలోచనలు నీరుగారి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వినూతన ఆలోచనలు రేకెత్తించేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు, నైతిక విలువలు పెంచాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఉత్సవాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బాలోత్సవంలో ప్రతి ఏటా పదివేలకు పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. పట్టణం లోని ప్రముఖులు, దాతల సహకారం తో నిర్వహించే బాలోత్సవాలను ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, తమ విద్యార్థులను ప్రోత్సహించి బాలోత్సవాలు విజయవంతమయ్యేందుకు సహకరించాలని కోరారు. మహబూబ్ నగర్ పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో 29 రకాల ఈవెంట్స్ ఉంటాయని,సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, ఏకాపాత్రాభినయం, స్పెల్ బి, స్వచ్ఛ తెలుగు, డ్రాయింగ్, నాటికలు ఈవెంట్లు జరుగుతాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## అలంపూర్ నుండి శ్రీశైలం సైకిల్ యాత్ర



**అలంపూర్ మేజర్‌న్యూస్:** గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మాదిరిగా కార్తీక మాసంలో అలంపూర్ పట్టణలో దాదాపు 100 మంది యువకులు సైకిల్ యాత్రగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుటకు శుక్రవారం జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో అన్నదానం కొరకు సైకిల్ లక్కీ లాటరీ నిర్వహించి వాటితో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. ఈ సంవత్సరం సైకిల్ లక్కీ డ్రాలో సైకిల్ గెలుపొందిన వ్యక్తి సింగవరం సాయినాథ్ అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాకులు ప్రశాంత్, శీను, భూపాల్, బీచుపల్లి, చిన్న సుధాకర్, అంజి ,రవి తదితరులు ఉన్నారు. వీరంతా మొదటి పాదయాత్ర ప్రారంభించిన నర్సప్ప, సుంకన్న వారి జ్ఞాపకంగా స్మరించుకుని శ్రీశైలం కు సైకిల్ యాత్రతో బయలుదేరి వెళ్లారు.

## చారకొండ వెంకటేష్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులుగా నియమింతులైన తెలంగాణ ఉద్యమనేత చారకొండ వెంకటేష్ ను ఆయన నివాసంలో శుక్రవారం గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యావంతులు చారకొండ వెంకటేష్ కు రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడిగా నియమించడం సంతోషదాయకమని సదానంద గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జడ్పీటీసీ బాలస్వామి గౌడు ,గెస్టు లెక్చరర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు కావలి కృష్ణ, కోశాధికారి భీమేశ్వర్ ఉపాధ్యాక్షులు బాల్ రాజ్, తదితరులు ఉన్నారు.

# పెచ్చులూడి పడిన తరగతి గది పైకప్పు..

### - విద్యార్థులకు తప్పిన ప్రమాదం





**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని ప్రకటనలే తప్ప మండలంలో కొన్నిచోట్ల ఇంకా పరిస్థితులు మారలేదు. శిథిలావస్థ భవనాల్లోనే భయం నీడలో విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. దేవాలయాలుగా ఉండాల్సిన విద్యానిలయాలు పేద పిల్లల పాలిట ప్రాణాంతకంగా మారుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని అంబటిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతి గది పైకప్పు పెచ్చులూడి పడగా విద్యార్థులు పెనుప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 120 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇట్టి పాఠశాలకు 7 గదులు ఉండగా ఒక గదిని అంగన్వాడి కేంద్రానికి కేటాయించారు. శుక్రవారం ఉదయం 5వ తరగతి విద్యార్థులు విరామ సమయంలో తరగతి గది నుండి బయటకు వెళ్తుండగా ఉన్నట్టుండి ఒక్కసారిగా స్లాబ్ పై కప్పు సిమెంట్ పెచ్చులు ఊడి విద్యార్థులు కూర్చునే డ్యూయల్ బెంచీలపై పడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లడానికి లేచి తలుపు వద్దకు వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఊహించని సంఘటనతో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. 32 మంది విద్యార్థులు గల 5వ తరగతి గది పైకప్పు సిమెంట్ పెచ్చులు తరచుగా కొంచెం కొంచెం ఊడి కింద పడుతున్నయని విద్యార్థులు వాపోయారు. ఇటీవలనే నాలుగో తరగతి గది పైకప్పు పెచ్చులు ఊడి పడ్డ ఘటనలో విద్యార్థులు భయభ్రాంతులతో బయటకు పరుగులు తీసిన సంఘటన మరువకముందే ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు. ఈ పాఠశాలలో రెండు గదులు శిథిలావస్థకు చేరాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని అంబటిపల్లి గ్రామస్తులు విమర్శించారు. పాఠశాలల భవనాలు మరమ్మతులు చేయించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వివిధ గ్రామాల ప్రజలు వాపోయారు. విద్యార్థుల భావితరానికి పునాదులు కావలసిన సరస్వతి నిలయాలు వాళ్ల భవిష్యత్తుకు అవాంతరాలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి మరమ్మత్తులు చేయించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రద్ధ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఈనెల 12 న బీసీల సదస్సు -బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఈనెల 12 న గాయత్రి ఫంక్షన్ హాల్ మహబూబ్ నగర్ యందు బీసీల సదస్సును నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రకటనలో ఎం.శ్రీనివాస్ సాగర్ తెలిపారు. శుక్రవారం టీఎన్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీల సదస్సు పోస్టర్ను వివిధ కుల సంఘ పెద్దలు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ, సదస్సుకార్యక్రమానికి అతిథులుగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి.చిరంజీవులు, శాంత లక్ష్మి ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ రవి కుమార్ ప్రజాపతి, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు పాల్గొంటున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావులు, కుల సంఘ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ నాయకులతో కలిసి రేపు భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల పాత్ర ఏ విధంగా ఉండాలి అనే అంశంపై చర్చతో పాటు ఈడబ్ల్యూఎస్ , జీవో 29 గురించి సవివరంగా చర్చ ఉంటుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ సదస్సులో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సలహాలు సూచనలు కూడా ఇవ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, జాంఢ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి. శేఖర్, రజక సంఘం అధ్యక్షుడు సి.దుర్గేష్, కాశికపడి యువజన సంఘం యూత్ క్యాషియర్ కొమల్ కుమార్, రజక సంఘ నాయకులు నర్సింహులు, మల్లేష్ ,పాండు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బాలచందర్, కుమ్మరి సంఘం నాయకులు నర్సప్ప, నాగప్ప ,మల్లేష్,ఆంజనేయులు, రవి కుమార్, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం చారిత్రాత్మకం

### - కులగణనతో బీసీలకు సంపూర్ణ సామాజిక న్యాయం - కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి చారి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశంలోనే చారిత్రాత్మకమని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ .ఎ.స్. ఏ .సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఐజా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్షావలాచారి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఏనాడు ప్రభుత్వాలు బి.సి ల గణాంకాలు చేయకుండా వీరి వెనుకబాటు తనానికి కారకులయ్యారని గ్రహించిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ఈనాడు రాష్ట్రంలో కుల గణనా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభించారని ఆయన అన్నారు. అంతేగాక రాష్ట్రంలో చెట్టుకు, గుట్టకు, లెక్కలు ఉన్నాయి కానీ బిసి గణాంకాలకు లెక్కలు లేవని ఈ కారణం చేత బీసీలు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థిక పరంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణాంకాల ఆధారంగా బి. సి లకు చట్టపరమైన రిజర్వేషన్ను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు అనేక ఏళ్లుగా బీసీలను వెనకబాటు తనానికి గురి చేశారన్న విషయాన్ని గ్రహించిన రాహుల్ గాంధీ గారు నేడు ఆయన ఆలోచనతో కుల గణన ఆధారంగా బీసీ సామాజిక వర్గానికి సంపూర్ణ న్యాయం చేకూరుతుందని ఆచారి మాట్లాడారు. ఈ గణాంకాలకు వచ్చిన అధికారులతో ప్రజలు మమేకమై పూర్తిస్థాయిలో సహకరించి బీసీల సామాజిక న్యాయానికి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి దోహదపడాలని ఈ సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి - ప్రజా సంఘాల నిరసన



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలని గద్వాల పట్టణం పాతబస్టాండ్ ఆవరణలో బాలిక తల్లి కవితతో పాటు వడ్డెర సంఘం నాయకులు, అఖిలపక్ష, ప్రజా సంఘాలు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. మైనర్ బాలిక మృతికి కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేయాలని, మల్దకల్ ఎస్ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విదంగా వడ్డెర రాజేశ్వరి కుటుంబానికి మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, కుటుంబంలో ఒకరికి ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రజా సంఘాలు శాంతియుతంగా ధర్నాలు చేసుకుంటామంటే కూడా పోలీసులు, ప్రజా ప్రతినిధులు అనుమతించకపోవడం దారుణం అన్నారు. అలాగే గద్వాల జిల్లాలో మైనర్ బాలికల పై అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలకు, పిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి, రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి, జిల్లా నాయకులు జయమ్మ, రేవతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరుదొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, సిపిఎం జిల్లా అధ్యక్షులు వెంకట స్వామి, బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి, వినోద్ కుమార్, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, టిపిఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, రైతు కూలి సంఘం నాయకులు ఉత్తనూర్ వెంకన్న, ఐపీఐ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సామాజిక కార్యకర్త చిట్టెం కిష్టన్న, కోళ్ల ఉశేన్, తీన్మార్ మల్లన్న టీమ్ నాయకులు ప్రవీణ్ రాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆంజనేయులు, ఆటో మక్ బూల్, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు గోపాల్, నర్సింహులు, కృష్ణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, మిట్టదొడ్డి నర్సింహులు, బుడకల ప్రకాష్, సిపిఎం ఉప్పేరు నర్సింహ, సిపిఐ ఆశన్న, ఐజ అహ్మద్, కుర్వ రాములు, చాకలి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో రోడ్డుకు మరమ్మత్తులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు ప్రధాన రాహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రయాణికులకు, వాహనాలకు ఇబ్బంది. కలుగకుండా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో శుక్రవారం గుంతల మయంగా మారిన రోడ్డుకు తారు వేసి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యకుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, కందికంటి శ్రీనయ్యగౌడ్, బాడిగ యాదగిరిగౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ శిఖర ప్రతిష్టాపన



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని తిమ్మాయిపల్లిలో నూతనంగా నిర్మించిన హనమాన్ దేవాలయానికి గ్రామానికి చెందిన లాయల, శ్రీ ఉందు విద్యాసం స్థల అధినేత రంగినేని వెంకట్ రావు హనుమాన్ దేవాలయ నిర్మాణాని రూ.30 లక్షలు విరాళం అందజేశారని ఆలయ నిర్వహకులు సుందర్ రావు, భాస్కర్ రావులు తెలిపారు. శుక్రవారం నిర్వహకుల ఆధ్వర్యంలో దేవాలయంలో శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా దేవాలయ నిర్మాణ దాత రంగినేని వెంకట్రావు హజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం దేవాలయం వద్ద గ్రామభక్త బృందంచే కార్తిక పూజలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు దేవాలయ నిర్మాణం దాత రంగినేని వెంకటరావుకు గ్రామస్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. శ్రీపతిరావు, జైపాల్, కమలాకర్ రావు, వంగూరు రాజేష్ గౌడ్, నాయిని తిరుమలేష్ ,కొండలు, భక్తులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 7న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు ఖో ఖో స్కూల్ గేమ్స్, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పిహెచ్ఎస్ తాండ్రలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో ఎంపికలో మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కర్ని పాఠశాల బాలిక రవళిక పాల్గొని ఆసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఖో ఖో పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, పిడి. బి.రూప శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పిడి బి రూప మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడలకు పాఠశాల నుండి 40 మంది బాలబాలికలను ,జాతీయ స్థాయికి ఖో ఖో క్రీడలకు 8 మంది బాలికలను పంపించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఖో ఖో పోటీలకు ఎంపికైన రవళిక ఈనెల 9 నుండి 11 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుందని ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్, పిడి బి.రూప తెలిపారు. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన రవళికను, అందుకు కృషిచేసిన పిడి బి. రూపను పాఠశాల జిహెచ్ యం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందించారు. పిడి రూప ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 17 సంవత్సరాల లోపు బాలికల ఖో ఖో జట్టు కోచ్ గా జిల్లా జట్టు తరుపున వెళ్ళిందని పాఠశాల జి హెచ్ యం .వెంకటయ్య గౌడ్ తెలిపారు.

## వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావాలని పాదయాత్ర



**అమరచింత, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావాలని కోరుతూ మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన శివ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఉద్దాల ఉత్సవానికి పాదయాత్ర చేస్తూ వెళ్లారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు, అమరచింత మీదుగా 40 కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేస్తూ శ్రీ కురుమూర్తి స్వామి సన్నిధికి పాదయాత్ర చేస్తూ వెళ్లారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావాలని మొక్కులను చెల్లించు కుంటున్నట్లు అమరచింత పట్టణంలో శివ తెలిపారు. కురుమూర్తి స్వామి ఉద్దాల ఉత్సవంలో ప్రత్యేక పూజలను చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావల్ సంతోష్ తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయడం జరుగుతుందనీ ,హౌస్ లిస్టింగ్ సర్వే అనంతరం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే నిర్వహణకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని సమాచారం లో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఎంట్రి సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రి జరిగినప్పుడు ఎన్యుమరేటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, ఎన్యూమరేటర్లు నాగరాజు, సునీత, సంబంధితశాఖ ఆధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా జరిగిన శ్రీ సోమవంశీయ క్షత్రియ సహస్త్రర్జున జయంతి..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ వారి ఆధ్వర్యంలో శ్రీ సోమవంశీయ క్షత్రియ సహస్త్రర్జున జయంతి పురస్కరించుకొని పాట్కర్ ( ఖత్రి ) కులస్తుల వారు శుక్రవారం రోజు పట్టణ ప్రధాన రహదారి పొడవునా పెద్ద ఎత్తున భక్తీ కీర్తనలతో భజనలతో పాటలు పడుతూ డప్పులు కొడుతూ నినాదాలు చేస్తూ పిల్లలు పెద్దలు మహిళలు అంత కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సంధ్భంగా కుల సంఘం నాయకులు మాట్లాడుతు శ్రీరాజరాజేశ్వర సహస్ర అర్జున కార్థిక సప్తమి జన్మ ఉత్సవా శుభాకాంక్షలు తెలుపుతూ సృష్టి స్థితి లయకారకులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృష్టికర్త అయిన బ్రహ్మ నుండి మొదలన వంశ వృక్షం బ్రహ్మ ఆయన కుమారుడు అత్రి నుండి చంద్రుడు నుండి ఆయు నుండి యయతి నుండి హై హై ఇలా కొనసాగి కృతవీర్యుడు ఆయన కుమారూడే ఈ రాజరాజేశ్వర సహస్రజునుడు అని ఈయన వర పుత్రుడు యుద్ధం సమయంలో ఆయనకు 1000 చేతులు ఆయుధాలు బలాన్ని బలంగా ప్రసాదించాడు దత్తాత్రేయ భగవాన్ సాక్షాత్తు రావణుని ఓడించి ప్రస్తుతం మధ్యప్రదేశ్ లో ఉన్న మహేశ్వర్ మాహిష్మతి రాజ్యంలో బంధించినట్లు పురాణాలు చెబుతున్నాయి అన్నారు. అదేవిధంగా ఈయన దత్తాత్రేయుడు నుండి ఒక మంత్రాన్ని వరం కోరుకున్నాడని ఎవరి ధనమైతే పోగొట్టుకు పోతుందో ఎవరి ధనమైతే పరుల పాలవుతుందో ఆ ధనం మళ్ళీ తిరిగి వచ్చే మంత్రాన్ని వరంగా పొందాడు ఆ మంత్రం "ఓం కార్తవీర్యార్జునో నమః రాజబాహు సహస్రవాన్ తక్స్య స్మరణమాత్రైన గతం నష్టంశ్చ లభ్యతే " ఈ విధంగా ఆయన పేరును స్మరించిన మాత్రన నష్టపోయిన పోగొట్టుకుపోయిన ధనం కూడా ప్రాప్తి చెందేటువంటి మంత్రం ఇది సహస్ర అర్జునుడు మధ్యప్రదేశ్ మహేశ్వర్ నాటి మహిష్మతి సామ్రాజ్యం రాజధానిగా చేసుకుని పరిపాలించినట్లు పురాణం చెప్పుకొస్తుందని అంతే కాకుండా ఈయన ఆగమనం సాక్షాత్తు విష్ణు భగవానుని చేతిలోని వేలుకున్న సుదర్శన చక్రమే ఈ కార్తవీర్యార్జునుడు హేయ్ అని మళ్లీ మహా పురుషుడి రూపంగా ఈ సృష్టిలో అవతరించాడని పురాణాలు చెప్తున్నారు అందుకే ఆయన జన్మ తిథి సందర్భంగా ఎస్ ఎస్ కె సమాజ్ సభ్యులు నారాయణపేట లోనే కాకుండా భారతదేశంలో ఉన్నటువంటి ప్రత్యక్షత్రియ సభ్యుడు ఈ యొక్క జన్మదిన వేడుకలు జరుపుకుంటారని సమాజ్ పెద్దలు నాగరావు నామాజీ, నాగురావు కమలాపూర్, నారాయణ రావు నగర్ తెలియజేశారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### - పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు, వై జనార్ధన్ రెడ్డి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలో నూతన ఉపాధ్యాయులుగా నియమించబడిన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు, వై జనార్దన్ రెడ్డి,మండల అధ్యక్షులు డి. శేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నియమితులైన 20 మంది ఉపాధ్యాయులకు మండల పిఆర్టియుటిఎస్ శాఖ ఆధ్వర్యంలో వారి ఎంప్లాయ్ ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయుల ఎంప్లాయ్ ఐడి జనరేషన్ ప్రక్రియ అన్ని పనులు పిఆర్టియుటిఎస్ సంఘం, జిల్లా శాఖ సహకారంతో పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను బోధించి నైపుణ్యాలు, సామర్థ్యాలను మెరుగుపరచాలన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, కిశోర్ కుమార్, పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, రాష్ట్ర భాద్యులు యం నరసింహ రెడ్డి, మాధవి, జిల్లా నాయకులు విరూపాక్షప్ప, నాగభూషణం, ఉపాధ్యాయులు రమేష్, తిమ్మప్ప, భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, ఆకాంక్ష, జ్యోతి, అనిల్ కుమార్ ,ఇమామ్ సాబ్, మమత,ఖాశీం అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరయ్యారు. వేద పండితులు స్వాగతం పలకగా స్వామివారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో తన సొంత నిధులు మూడు కోట్లతో ఆలయ పునర్నిర్మా ణ కార్యక్రమాన్ని చేపట్టి ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా కనుల పండుగగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి ముఖ్యమంత్రి సతీమణి గీత సోదరులు కృష్ణారెడ్డి జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
9 నవంబరు 2024

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు













**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైనశ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బిరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, రామనాథం, పవన్ తదితరులు ఉన్నారు.

**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి వేడుకలను నిర్వహించారు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్ రెడ్డి అల్లిపూర్ వెంకటస్వామి హరీష్ రెడ్డి సైదులు పండ్లపాష వంగ రామన్ గౌడు సాయినపల్లి మాజీ సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్ తదితరులు ఉన్నారు

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోడిధల రాము ఆధ్వర్యంలో నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి సహకారం సూచనతో నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్య మంత్రి కి నాగర్ కర్నూల్ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. నాగర్ కర్నూల్ ముద్దుబిడ్డ డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం తో రాష్ట్రము యొక్క సర్వతో ముఖాభివృద్ధికి పాల్పడుతున్న ఏకై క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలాన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మరో 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూరు మాజి సర్పంచ్ పర్వతాలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యర్శి పొలమోని మస్తాన్, జిల్లా కార్యదర్శి నాని గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ %రాజీ% ప్రవీణ్, కంటెస్టెడ్ యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ మండల ప్రెసిడెంట్ నరసాయిపల్లి రాము,పిట్టల రవి, మల్లేష్, గ్రామ అధ్యక్షుడు లేట్ల బాలస్వామి , %దీ% లింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నపాల్గొన్నారు.

**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు కూడా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తి సహకారం సూచనతో అచ్చంపేట నియోజకవర్గంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభివృద్ధి పథంలో అచ్చంపేటను నడిపిస్తున్నారని అన్నారు.ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం తో రాష్ట్రము యొక్క సర్వతో ముఖాభివృద్ధికి పాల్పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాల్గొన సాగిస్తున్న రేవంత్ రెడ్డి గారు మరో 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రమైన కోయిలకొండలోని స్వామి వివేకానంద చౌరస్తాలో కార్యకర్తలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్. యూత్ కాంగ్రెస్ నారాయణపేట జిల్లా జనరల్ సెక్రెటరీ గద్దె గూడెం నవీన్ కుమార్. మాజీ ఎంపిటిసిలు యాదవ్ కుమార్. రోజా జగన్ గౌడ్. నాయకులు కొండారెడ్డి. నాగరాజు. రామస్వామి. రవీందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ .మాగ్య నాయక్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, గోపాల్,నాయకులు చిన్నయ్య, ఆశన్న,మోహన్ రెడ్డి,మన్యపు రెడ్డి,రవీందర్ రెడ్డి,పులిందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,అనంతయ్య, మాసయ్య,శ్రీనివాస్ రెడ్డి, అనిల్,కొట్య నాయక్,టిక్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నవాబుపేట్ మండల కేంద్రంలో గల స్టార్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య అధ్యర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,శ్రీహరి,అజర్ అలీ,కొండల్,బంక వెంకటయ్య,రాజశేఖర్,ప్రేమ్ చంద్,సిర్పసత్యం,ఆనంద్,నీలకంఠ,మణికంఠ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో పాలమూరు ముద్దుబిడ్డ జడ్.పి.టి సి స్థాయి నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గా ఎదిగిన ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను, కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.టిసి మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య,మల్లికారజిన రెడ్డి, వెంకటేష్ గౌడ్, వడియాల్ విజయ్ కుమార్,ఏ. యస్ జహాంగీర్ ,పల్లె జహాంగీర్, ఆదమ్, బుచ్చి రెడ్డి, రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ కోట్ల పర్వతాలు ,ఉస్మాన్, బాలస్వామి, కాంగ్రెస్ నాయకులు జహీర్, గోదా కృష్ణ, రాములు, ఆంజనేయులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి కేకును కట్ చేసి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు ప్రజాప్రతినిధులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, షుకుర్, శ్రీను, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, ఆఫ్షన్ నెంబర్ మోబిన్ పార్టీ నాయకులు గోవిందు, నవీన్ రెడ్డి మహబూబ్, రిజ్వాన్ యుగంధర్ గౌడ్, సంగాల నర్సింహులు, గంట రమేష్, దౌలన్న,వంట భాస్కర్,ఓం ప్రకాష్, సీతారాముల, ధర్మ నాయుడు, అన్వర్, మోబిన్ భాను ప్రకాష్ రెడ్డి నరసింహ, తుమ్మల నర్సింహులు యాదవ్, నాగేంద్ర యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , గువ్వల గోపాల్ , గాంధీ,వీరేష్ మొయిద్దీన్, జాన్ మబ్బు, దౌవన్న , ఫయాజ్, ప్రవీణ్, సత్యం రెడ్డి, చిరు, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ మోహన్ యాదవ్ పరశు రాముడు, ప్రీతం నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రైతులు సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడని ఆయన ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి పోతారని రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి వేడుకలను స్వీట్లు పంచుకున్నారు జరుపుకున్నారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కర్రెల బాలరాజు బాలమశి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు సేవలు గురించి గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ఏఈఓ నాగరాజు జిల్లా ఆర్టిఐ చైర్మన్ నాయకులు చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు వెంకటయ్య కాలిక్ కృష్ణయ్య శ్రీరాములు తెలుగు బాలయ్య శివాలు బంగారయ్య రాములు మేస్త్రి శివ తదితరులున్నారు.

**కొత్తకోట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బర్డే కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం రేవంత్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేకులు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువరైతు రాజు దారుణ హత్య..





**వెల్దండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎంజి కాలనీ తండా కు చెందిన ఇస్లావత్ రాజు ( 28) అనే యువరైతు గురువారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం. రాజు తన భార్య హిమబిందుతో కలిసి గురువారం రాత్రి తమ వ్యవసాయ పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటకు నీరు పెట్టడంతో పాటు అడవి పందుల భారి నుండి పంటను కాపాడుకునేందుకు కాపుగా అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో వేరుశనగ పంటకు స్ప్రింకర్స్ ద్వారా అందిస్తున్న నీటిని అందిస్తున్న పైపులను మరో చోటుకు మార్చేందుకు వారి వ్యవసాయ పొలంలో మరోచోట ఉన్న బోరు మోటారులను ఆఫ్ చేసేందుకు వెళ్లి రాజు తిరిగి రాలేదు. ఎంతసేపటికి రాజు తిరిగి భార్య హిమబిందు వద్దకు రాకపోవడంతో రాజు మూడవ అన్నకు సమాచారం అందించి అందరూ కలిసి వ్యవసాయ పొలంలో వెతక సాగారు. రక్తపు మడుగులో అప్పటికే చనిపోయిన రాజును చూసి లబోదిమంటూ ఏడుస్తూ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి సి.ఐ విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రాజు మొహంపై తలపై బలంగా కొట్టడంతో రాజు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. రాజు హత్యపై డాగ్స్ క్వాడ్ని పిలిపించి హత్య జరిగిన తీరును డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలను సేకరించారు. అనంతరం రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజూకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజు మృత్తిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ తండావాసులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. రాజు మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయం
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం ఆర్ సునీత




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం ఆర్ సునీత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు న్యాయవాదులతో కలిసి ర్యాలీ నిర్వహించి న్యాయ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. కళాకారులతో పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచితన్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ రజని మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం, సంక్షేమ చట్టాలు గురించి తెలియజేయడం జరిగింది.

## పూర్తి కావస్తున్న జిల్లా గిరిజన బంజారా సేవ భవన నిర్మాణం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీమంత్రి నిరంజన్ రెడ్డికృషితో అత్యంత సుదరంగా రూపుదిద్దుకుంటున్న జిల్లా బంజారా సేవా సంఘం భవనం. పనులు పరిశీలించిన మాజీ జిల్లా గిరిజన సేవా సమితి అధ్యక్షులు జాత్ర్ నాయక్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా గిరిజనుల కోసం ఎంతో శ్రమించి రాజాపేట శివారులో అత్యంత విలువైన భూమి 30 గుంటలు కేటాయించి జిల్లా గిరిజన భవనం రాష్ట్రములోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఉండాలని అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ను ఒప్పించి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలు మంజూరు చేయించి సహకరించారని అందుకు గిరిజన జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని జాత్రు నాయక్ అన్నారు. నిరంజన్ రెడ్డి తన హయాములో జరిగిన అభివృద్ధి పనులు ఎక్కడ నిలిచిపోకూడదని ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి జిల్లా గిరిజన భవనం సంత్ సేవాలాల్ జయంతి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిరంజన్ రెడ్డి అధికారులను కోరారని జాత్ర్ నాయక్ వివరించారు. శుక్రవారం నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తో కలిసి ఆయన గిరిజన భవనం పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.

## శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులు సాధించిన సూపర్ హేట్రిక్ వరల్డ్ రికార్డ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్ లో 20 రాష్ట్రాల నుంచి పాల్గొన్న పదివేల మంది శ్రీ చైతన్య విద్యార్థులు మూడు గంటల్లో 600 గణిత ఫార్ములాలను ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులందరూ మూడు నుండి పది సంవత్సరాల లోపు విద్యార్థులు కావడం విశేషం. ఈ కార్యక్రమానికి హాజరైన %ఖ ఖ% లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య అకాడమిక్ డైరెక్టర్ సీమ, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులు సాధించిన సూపర్ హేట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టం అని అభివర్ణించారు. పై ఘనత సాధించిన విద్యార్థులకు వనపర్తి బ్రాంచ్ తరపు నుండి ఏజీఎం భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపల్ జవహర్ బాబు , కోఆర్డినేటర్ గోపి ఇన్చార్జెస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీకి చెందిన నలబోతు నరసింహ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా ఎస్సీ కాలనీకి చెందిన చేన్న గళ్ళ లక్ష్మీదేవమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే 5000 రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించారు దీంతో కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో గవర్నర్ అధ్యక్షుడు శివన్న నాయకులు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వెంకటయ్య కృష్ణయ్య శ్రీశైలం నాగరాజు తదితరులు ఉన్నారు.

## తేమ, తాలులేని ధాన్యం కొనుగోలు చేయాలి
### అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** సరైన తేమ, తాలు లేకుండా వరి ధాన్యం స్వీకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను సూచించారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలో పి. ఏ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన జనంపల్లి మిద్దె మన్నెమ్మ గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న "జె.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు (3000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానుయేలు, కాలనీ పెద్దలు ఎన్.జే. బోఏజు, పి శేఖర్, శ్యాం కుమార్, కిరణ్, ఎస్పీ అనిల్ కుమార్, దేవదానం, ప్రభాకర్, లూకా, జె.ఎస్. ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె. భక్తరాజు, మహిమ రాజు, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నుంచి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ లో చేరిక



**అమరచింత, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ అమరచింత పట్టణ సభ్యులు, సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం. ప్రభాకర్ శుక్రవారం పట్టణంలోని మార్క్స్ భవనంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. సూర్యం సమక్షంలో పార్టీలో చేరారు. గత అనేక ఏండ్లుగా సిపిఎం పార్టీ లో కొనసాగుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్న ఎం. ప్రభాకర్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ యొక్క సిద్ధాంతాలకు, కార్యాచరణ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యానని అన్నారు. మాస్ లైన్ పార్టీ యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని, భవిష్యత్తు కార్యకలాపాలలో పాల్గొంటానని ప్రభాకర్ పార్టీలో చేరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి. హనుమంతు, ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి ప్రసాద్, అమరచింత మండల కార్యదర్శి కే. రాజన్న, మండల నాయకులు రాజు, సామెల్, భక్తి, కురుమన్న, ఏసన్న, మసలమని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రార్జున జయంతి వేడుకలు
### బిర్యాలీలో కదం తొక్కిన మహిళలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వ ఉన్న్యంలో శుక్రవారం క్షత్రియుల ఆరాధ్య దైవం సహశ్రార్జున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్రార్జున చిత్ర పటంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో సమాజ్ మహిళలు విశేష వస్త్ర ధారణతో వందలాది మంది మహిళలు కదం తొక్కిన జేయజేయ కారాలు చేశారు.అనంతరం అంబాభవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య వక్తలు మాట్లాడుతు ఎస్ ఎస్ కే సమాజ్ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు.ప్రజా సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.విద్యా,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగు రావు నామాజీ ,రాష్ట్ర కార్యదర్శి రాజీవ్ కుమార్,సమాజ్ అధ్యక్షులు కే.నాగురావు నగరి నారాయణరావు,సి ఎస్ సి సభ్యుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, కాంజీ నారాయణరావు, కౌన్సిలర్లు ప్రమీల,అంబిక తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చిమనగుంట పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు సునీత ఇటీవల కొంత అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స ల నిమిత్తం ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి లక్ష రూపాయల ఎల్ఓసిని అందజేశారు. చీమన గుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి సతీమణి సునీత గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది తమకు మెరుగైన చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయం అందేలా చూడాలని బాధితులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ని కోరారు అందుకు సానుకూలంగా స్పందించి ఆయన లక్ష రూపాయల విలువ గల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు. బుధవారం ఎల్ ఓ సి ని హైదరాబాద్ లోని మాదాపూర్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో ఇంచార్జ కె బీ నాయుడు నరేందర్ రెడ్డి కి అందజేశారు.

## ఘనంగా కార్తీక సప్తమి జన్మ మహోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ధన్వాడ శ్రీ రాజ రాజేశ్వర్ సహస్త్రార్జున కార్తీక సప్తమి జన్మ మహొత్సవము కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో అర్చకులు టీ ప్రభాకర్ రావు ఎస్ ఎస్ కే సమాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క జన్మదిన వేడుకలను శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ లు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, కాంగ్రెస్ నాయకులు తౌఫిక్, పెద్ద బుచ్చిరెడ్డి, ఏకే వెంకటేశ్వర రెడ్డి, రాకేష్ గౌడ్, వీరేష్ గౌడ్, బాలరాజు, దేవరాజు, మాసన్న, దీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పుట్టనరోజు సందర్భంగా దన్వాడ మండల కేంద్రం నందు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గాజుల శివకుమార్ ,దన్వాడ పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జట్రం లక్ష్మయ గౌడ్, నీరటి రామచంద్రయ్య, రాగ్య నాయక్, జుట్ల ఆనంద్ కుమార్, కంచే నరేందర్, రాజేష్ గౌడ్, వెంకటపురం రాము గౌడ్, నరేందర్ గౌడ్, నీరటి బాబు, కురువ మల్లేష్, పూజారి నర్సింలు, హుశనయ్య, సంద స్పీకర్ లక్ష్మయ్య, యూసుఫ్ ఖాన్, తురబ్బాయి, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**కోస్గి మేజర్ న్యూస్,:** కొడంగల్ నియోజకవర్గ ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలోముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేశారని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్,కౌన్సిలర్లు భానునాయక్,ఇద్రిస్,మాస్టర్ శ్రీనివాస్,బాలేష్, నాయకులు అన్న కిష్టప్ప, ప్రకాష్ రెడ్డి, హరికుమార్,ప్రసన్న రెడ్డి, నాగులపల్లి నరేందర్,భీంరెడ్డి, దోమ రాజేశ్వర్, చందనగారి వేణుగోపాల్, లక్ష్మీనారాయణ గౌడ్, టెంట్ నర్సింహ,విద్యాసాగర్,ఓంప్రకాశ్,ఆనంద్ రెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మల్లెపల్లి జగన్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, పర్షపాకుల శేఖర్, వర్కాల భాస్కర్ రెడ్డి, సైదులు యాదవ్, జమ్మల శ్రీకాంత్, ప్రవీణ్, సంతు యాదవ్, పాండురంగారెడ్డి, రేష్మ బేగం, దున్న సురేష్, రవీందర్, రామకృష్ణ, మాలిక్, తదితరులు ఉన్నారు.














**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ క్షీరలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని రాష్ట్రవ్యాప్తం గా అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, మైనారిటీ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వాలీ సైక్, మంజూర్, అంబ్రెష్ గౌడ, కృష్ణ, వెంకటేష్, అలీ ఖాన్, నవీన్, మహిబూబ్,మొదుర్దార్, బాబు, మహదేవ్, సుగురేష్, ఆకాష్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఒప్పంద అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ప్రోగ్రాం నిర్వహుంచారు. ఈ వేడుకకు అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 11యూనివర్సిటీ లలో లో పనిచేస్తున్న 1445 మంది ఒప్పంద అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించి ఆయా కుటుంబాలలో వెలుగులు నింపాలని, యూనివర్సిటీలో బోధన, పరిశోధన మెరుగుపడాలంటే ఒప్పంద అధ్యాపకుల సర్వీస్ ను క్రమభద్దికరించాలని,సెట్, నెట్ పీహెచ్డీ అర్హతలు ఉన్నాయని,ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ పే స్కేలును వెంటనే అమలు చేయాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు డా రవికుమార్,డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ భూమయ్య, మాధురి మోహన్, డా గౌస్ మొయిండ్దీన్, రామ్మోహన్, గాలన్న,జ్ఞానేశ్వర్, రవి పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సామాజిక విప్లవకారుడు సీఎం రేవంత్ రెడ్డి అని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్' చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా 'కేంద్రంలోని ఆర్అండ్ చౌరస్తా సమీపంలో శుక్రవారం సీఎం రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్నతర్వాత అన్ని వర్గాల వారికి ఇటు క్యాబినెట్ , అటు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లుగా ప్రాతినిధ్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ నాయకులు వినోద్ కుమార్. చంద్రకుమార్ గౌడ్, ఎన్.పీ. వెంకటేష్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, లింగంనాయక్, రాములు యాదవ్, అజ్మత్అలీ అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, యువజన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు మండల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి కి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కులగణన సర్వేలో నాయకులు కార్యకర్తలు అధికారులకు తోడుగా నిలిచి సర్వేను పూర్తి స్థాయిలో పూర్తి చేసి బహుమతిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరావు రమేష్ గౌడ్ గఫూర్ జనార్ధన్ నరేందర్ గౌడ్ శేఖర్ సురేష్ రమేష్ చంద్రయ్య బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** శుక్రవారం సాయంత్రం లింగాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు,రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, స్పోక్ పర్సన్ రమణ, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ సాగర్, సురాపూర్ వెంకటేష్, రవీందర్ గౌడ్, బాలాజీ నాయక్, కిషన్ నాయక్, చికెన్ మల్లయ్య, కురువ శ్రీశైలం, నందిని, రవి, హరితేజ గౌడ్ ,చించేటి శివ, వెంకటేష్ నాయక్, కోమటికుంట కృష్ణ, రవి నాయక్, మండల యన్ యస్ యు ఐ అధ్యక్షులు సాయి యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ సత్య శిలారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోంకి వెంకటేష్ తదితరులున్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి.



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు మెండే శ్రీను నూతన గృహప్రవేశానికి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి,మహబూబ్ నగర్ మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిలు హాజరై. సత్యనారాయణ స్వామి వ్రత తీర్థప్రసాదాలు స్వీకరించి,మండల నాయకులతో ముచ్చటించారు. ఈకార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదెమోని నర్సింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగిరెడ్డి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెండే లక్ష్మయ్య,తాహేర్,జడ్చర్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శుక్రవారం రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులలో ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వంట గదులను పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరైనా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడి జూనియర్స్ విద్యార్థులను వేధిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాక్ రిజిస్టర్ లో వచ్చే సరుకులను నమోదు చేయాలని, మెస్ హాల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని ఆధారంగా భోజనాల ను సిద్ధం చేయాలని అన్నారు. హాస్టల్లో గదుల కేటాయింపు స్ట్రెంగ్త్ ప్రకారంగా నిర్ణయించాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య వార్డెన్లు గాలన్న, జ్ఞానేశ్వర్, పిఆర్ఓ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

### ఐక్యూఏసి డైరెక్టర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నూర్జహాన్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఐ క్యూ ఏ సి డైరెక్టర్ గా రసాయన శాస్త్ర విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ నూర్జహాన్ ను నియమిస్తూ వీసీ ఆచార్య శ్రీనివాస్ ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు.ఆమె గతంలో యూనివర్సిటీ లో ఎన్నో కీలక బాధ్యతలు చీఫ్ వార్డెన్ గా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా, రసాయన శాస్త్ర విభాగాధిపతిగా, పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ గా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ గా ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రసాయన శాస్త్రం విభాగానికి బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్నారు. కార్యక్రమం లో రిజిస్ట్రార్ దా మధుసూదన్ రెడ్డి, పీజీ కాలేజీ,ఫార్మసీ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెనింగ్...

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గంలోని 271 పోలింగ్ కేంద్రాలలో శని, ఆదివారాలలో స్పెషల్ క్యాంపెనింగ్ డేస్ లను నిర్వహించడం జరుగుతుందని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్డీవో శ్రీను నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులలో అన్ని పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు, ఓటర్ వివరాల్లో ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని ఏఆర్ఓ శ్రీను నాయక్ ఓటర్లకు సూచించారు.

## రాష్ట్ర అధ్యక్షులుకి మాతృవియోగం

### పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏం పర్వత రెడ్డి తల్లి ఎం కౌసల్య గురువారం రాత్రి స్వర్గస్తులైనారు, శుక్రవారం ఆమె మృత దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్ల,చంద్రమౌళి, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్, సూర్య శంకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై వేధింపులు - వ్యక్తి రిమాండ్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ జిల్లా కేంద్రంలోని ఒక కళాశాలలో అతిథి అధ్యాపకుడిగా తనకు ఉద్యోగం కోసం వచ్చిన ఆంజనేయులు అనే వ్యక్తి.. అక్కడే ఉన్న మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో అక్కడ ఉన్నవారు గద్వాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకి చేరుకున్న పోలీసులు అంజనేయులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిసింది.

## పూడ్చబడిన వ్యక్తి శవాన్ని వెలికి తీసి పంచనామా - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పూడ్చబడిన వ్యక్తి శివాని వెలికి తీసి పంచనామా నిర్వహించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన సామ నవీన్ వయస్సు:23 సం. అను వ్యక్తి తేదీ: 17/10/2024 నాడు మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో తన ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోవడంతో మృతుని శవాన్ని మరుసటి రోజు వారి కుటుంబ సభ్యులు బొప్పలి శివారులో గల స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని మరణంలో అనుమానం ఉన్నదని మృతుని తండ్రి మున్నయ్య ఇటీవల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం తహసిల్దార్ జ్యాకీర్ అలీ మరియు నాగర్ కర్నూల్ జనరల్ హాస్పిటల్ టీమ్ ఆఫ్ డాక్టర్లు హనుమంతరావు, దశరథం సమక్షంలో పూడ్చబడిన శవాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## నూతన సివిల్ సప్లయ్ అధికారి వై పి రమేష్ ను సన్మానించిన యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై పి రమేష్ గారిని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి సివిల్ సప్లయ్ అధికారిగా పనిచేసిన ఇర్ఫాన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతడిని వెంటనే బదిలీ చేయాలని బిసి పొలిటికల్ జెఎసి డిమాండ్ చేయడంతో గురువారం నాడు ప్రభుత్వం అతనిని మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేసి అయన స్థానంలో వై పి రమేష్ గారిని నియమించింది. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారుకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



**లింగాల,మేజర్ న్యూస్ :** ఇంటి ఎదుట పార్కు చేసిన కారును గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించిన ఘటన మండల పరిధిలోని అప్పాయపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అప్పాయపల్లి గ్రామానికి చెందిన పుట్ట మధుసూదన్ రెడ్డి [illegible] 4539 నెంబర్ గల కారును ఇంటి వెనుక చింత చెట్టు కింద పార్కు నసత 5:30 గంటల సమయంలో చూడగా అగ్నికి కారు దగ్ధమై కనిపించింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## మాలలపై విషం కట్టడం మానుకోవాలి మందకృష్ణ మాదిగ కు సూచించిన జాతీయ మాలమల మహానాడు నేతలు



**పాలమూరు మేజర్ న్యూస్:** మాలలపై విషం కక్కడం మానుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో - ఆర్డినేటర్ బ్యాటరీ వెంకట స్వామి అన్నారు. శుక్రవారం ఆ సంఘం ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎక్కడ తన ఉపాధికి గండి పడుతుందోనని మందకృష్ణ మాదిగ ఆందోళన చెందుతున్నట్లు గురువారం జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ మాట్లాడిన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. 2 శాతం ఉన్న అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తుంటే, మాదిగల రిజర్వేషన్లు మాలలు దొబ్బి తింటున్నారనడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి తప్పాడని చెప్పడం సరికాదన్నారు. రాజ్యాంగ బద్దంగా వచ్చిన రిజర్వేషన్లు పొందుతున్న మాలలపై విషం కక్కడం ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. మనువాదుల మోచేతి నీళ్లు తాగుతున్న మందకృష్ణ తన వైఖరి మార్చుకొని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టి, దళితుల జనాభా దామాషా ప్రకారం 30 శాతానికి రిజర్వేషన్ పెంచుకునేందుకు చేస్తున్న తమ పోరాటంలో కలిసి రావాలనికోరారు. సమావేశంలో నాయకులు గండీటి చిన్న, బ్యాగరి దాసు, గుడ్ల రవికుమార్,రాంచంద్రయ్య, గోనెల ఆనంద్ పాల్గొన్నారు.

## జన శిక్షణ సంస్థను సేవలు వినియోగించుకోవాలి వనపర్తి బీసీ కార్పొరేషన్ ఈ డీ సుబ్బారెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు జన శిక్షణ సంస్థ అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్బారెడ్డి కోరారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో నారాయణపేట బార్బర్లకు బుధవారం ఏర్పాటుచేసిన పీఎం రజక విశ్వకర్మ, పీఎం విశ్వకర్మ 7 వ బ్యాచ్ నైపుణ అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జన శిక్షణ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. జన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో వేలాదిమంది వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, బ్యాంకుల ద్వారా పిఎం విశ్వకర్మ, పీఎం రజక విశ్వకర్మ కింద ఋణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. వృత్తిలో మెలకువలు నేర్చుకొన్నవారు ఆర్థికంగా స్థిర పడటంతో పాటు వారి కుటుంబాలు బలోపేతం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ రిసోర్స్ పర్సన్ వసుంధర, పాండు, ఏపీఓ వనజాదేవి,సత్యనారాయణ రెడ్డి,సాయి కిరణ్ రెడ్డి,హర్షద్, బందగి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రచార కమిటీ చైర్మన్ మధు యస్కి గౌడ్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యస్కీ గౌడ్ నారాయణ పేట జిల్లా నాయకులు నరేష్ కు శుక్రవారం ఓబీసీ సెల్ రాష్ట్ర సోషల్ మీడియా నాయకుడిగా భాధ్యతలు అప్పగించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లాకు అవకశం కల్పించిన మధుయాష్కీ గౌడ్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిలాష్ దామరగిద్ద అంబేద్కర్ మండల ఉపాధ్యక్షుడు అశోక్ ,గౌస్ మాజీ కో ఆప్షన్ మెంబర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వడ్లు కొనుగోలని అదనపు కలెక్టర్‌ను కోరిన మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ దాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడం లేదని మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లను కోరారు. శుక్రవారం కొత్తకోటలోని మల్లంబావి దగ్గర వరి దాన్యాన్ని పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా అయన రైతులతో కలిసి అదనపు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. రైతుల దగ్గర దాన్యాన్ని తీసుకుంటున్నట్లు పేపర్లో ఫోటోలు దిగుతున్నారు కానీ నిజానికి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై దాన్యాన్ని ఆరబెట్టుకొని రైతులు కష్టపడుతున్నారని సింగిల్ విండో ద్వారా దాన్యాన్ని పరిశీలించి తేమ శాతం ఉన్నప్పటికీ దాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన తేమ శాతం ధర రైతులకు ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు పంటలు కోసుకొని రోడ్లపై దాన్యాన్ని పెట్టుకొని ఆరబెట్టుకొని రోజులు గడుస్తున్న ప్రభుత్వం గుర్తించడం లేదని అధికారికి వివరించారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే దాన్యాన్ని కొనుగోలు చేయాలనీ సంబంధిత వారికీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎంసి. చైర్మన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద ఏర్పాటు చేసిన మారుతీ కాటన్ మిల్ సి సి ఐ కేంద్రాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రామాపురం శివ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్నా ఇబ్బందులను సిసిఐ వారి దృష్టికి తీసుకోని వెళ్ళి వాటిని పరిష్కరించి మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు . అదే విధంగా జిన్నింగ్ మిల్ దగ్గర జరిగిన అగ్నిప్రమాదం ను పరిశిలించి ప్రమాదం జరిగిన వివారాలు తెలుసుకుని మిల్ యజమానులకు ధైర్యాన్ని ఇచ్చి సూచనాలు ఇచ్చినారు. విరి వెంబడి కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కేవీయన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీమోహన్ ఏపీఎం చంద్రయ్య సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి పండిత్ రావు పాండురంగారెడ్డి రమేష్ గౌడ్ వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నర్మదా జనార్ధన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు అర్చన సరిత సీసీలు వివో ఏలు రైతులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాషాపురం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తీసుకు వెళుతున్న ఒక ఆటోను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కర్నూల్ జిల్లాకు చెందిన షరీఫ్ నగర్ కాలనీలో ఉంటున్న ఎరుకలి రఘురామయ్య ఏపీ 21 టి యు 5711 ఆటోలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వం ప్రపరచేసే రేషన్ బియ్యాన్ని అందాజా 3.5 క్వింటాల బి అని కర్నూలుకు తరలిస్తుండగా ఆలంపూర్ పోలీసులు పట్టుకొని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## 10న సీఎం రేవంత్ రెడ్డి రాక : హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ





**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రానున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రాకను దృష్టిలో ఉంచుకొని హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్పీ జానకి తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు. ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పల్లమరి గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాడిదకు రంగులేసి ముస్తాబు చేసినట్టు

## హద్దులు మీరి హామీల మత్తులో తెలంగాణ ప్రభుత్వం

### -రుణమాఫీ ఊసేలేదన్న బీజేపీ జిల్లా నాయకుడు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షకు భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని బీజేపీ జిల్లా నాయకుడు సింగారం ఆంజనేయులు మండిపడ్డారు.రైతుల రుణమాఫీ విషయంలో మూర?త్వ ధోరణి ప్రదర్శిస్తున్నారని,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇది ప్రజా ప్రభుత్వం అని,రైతు ప్రభుత్వం అని బోగస్,బోడియం మాటలతో రైతులను అవమానపరిచారన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా రైతులకు రుణ మాఫీ తూ తూ మంత్రంగా కొద్దిపాటి రైతులకు ప్రయోజనం కల్పించి,60శాతం రైతులకు రుణమాఫీ చేయకుండా చేతులు దులిపేస్తూ హైదరాబాద్ లో హైడ్రా పేరుతో కమీషన్ల డ్రామాతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి మార్చుకొని రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు,లేనిఎడలనెత్తిన పెట్టుకున్న రైతులే రాబోయే రోజుల్లో మరో ఉద్యమాన్ని లేవనెత్తి పాతాళానికి తొక్కడం ఖాయమని ధీమా వ్యక్త పరిచారు.

## రైతుల పక్షం కాంగ్రెస్ ప్రభుత్వం..

- వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్.. వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి
- జగత్‌పల్లిలో ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్. వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి లు అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం జగత్ పల్లి. మణిగిల్ల. అల్వాల గ్రామాల్లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని వారు పిలుపునిచ్చారు అంతకుముందు జగత్ పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినన్ని పురస్కరించుకొని కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకును వరి కొనుగోలు కేంద్రం దగ్గర కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి. సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా కార్యకర్తలు నినాదాలు చేశారు అనంతరం స్వీట్లు పంచుకున్నారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు యాదవ్ కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య సాగర్. హరిజన్ చంద్రయ్య బీచుపల్లి సాగర్ యంట్ల రవీందర్ యాదవ్. వెంకటయ్య యాదవ్ బి పురుషోత్తం యాదవ్. శేషు యాదవ్ శారద నాని యాదవ్ అశోక్ యాదవ్. ఉప్పరి శ్రీనివాసులు వెంకట్ రాములు శివ యాదవ్ సుంచర్ మొని వెంకటయ్య రాములు చేవ్వ రాములు యాదవ్. అల్వాల మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ల జాడేది

### - మాజీ యంపిటిసి జి.బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ వరి ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని బిజెపి నాయకులు, మాజీ యంపిటిసి జి.బలరాం రెడ్డి అన్నారు. గొప్పల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ఇప్పటివరకు ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలు చేసిన జాడ కనబడడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగులను సైతం సరఫరా చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు, రైతులకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం అనేక ప్రజా, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికే రైతుబంధు, రైతు రుణమాఫీ లను ఎగ్గొట్టి రైతులను ఘోష పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోలును చేపట్టాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతామని ఆయన అన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757